నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
గురువారం 11 మే 2023

విద్యార్థికి అభినందన



నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రానికి చెందిన నాగ పోశయ్య, బీరవ్వ దంపతుల కూతురు నాగ పూజిత ఇంటర్మీడియట్ సెకండియర్‌లో 966/1000 మార్కులు సాధించి సెకండ్ టాపర్‌గా నిలిచి సత్తా చాటింది. దీంతో విద్యార్థిని నాగ పూజితను జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ శాలువాతో బుధవారం సన్మానం చేసి వారిని అభినందించారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసయ్య, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, నాగ పూజిత తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలను అక్కున చేర్చుకున్న శిశుసంక్షేమ శాఖ



నవతెలంగాణ-రామారెడ్డి

అనాథ పిల్లలను అక్కున చేర్చుకొని, ప్రభుత్వ హాస్టల్లో చదివిస్తామని బుధవారం పిల్లలకు ధీమా కల్పించారు. మండలంలోని రామారెడ్డికి చెందిన లక్ష్మి-రాములు మృతి చెందగా, కొడుకు, కూతురు అనాథగా ఉండటంతో, బాల సంరక్షణ అధికారి స్రవంతి, బాధిత కుటుంబాన్ని కలిసి, పిల్లలకు అండగా ప్రభుత్వం ఉంటుందని, పిల్లలను హాస్టల్లో చదివిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దండ బోయిన సంజీవ్, చిల్డ్రన్ ప్రొడక్షన్ సోషల్ వర్కర్ వీణ, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

'చీఫ్ మినిస్టర్స్ కప్'

క్రీడా పోటీలకు విస్తృత ఏర్పాట్లు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- అధికారులతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని మరింతగా ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చీఫ్ మినిస్టర్స్ కప్ -2003 క్రీడా పోటీల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఈ పోటీలు జరుగనున్నాయని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ బుధవారం చీఫ్ మినిస్టర్స్ కప్ -2003 క్రీడా పోటీల నిర్వహణతో పాటు నర్సరీలు, ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించడం తదితర అంశాలపై సంబంధిత అధికారులు, ఎంపీడీఓలు, ఏ.పీ.ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 15, 16, 17 తేదీలలో మండల స్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ అంశాల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిని జిల్లాస్థాయి పోటీల కోసం పంపించాలని సూచించారు. 15 నుంచి 36 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారందరూ ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కోసం మండల స్థాయిలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీఓ, మెడికల్ ఆఫీసర్, పీ.డీ, పీ.ఈ.టీ, స్టేషన్ హౌస్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్‌తో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేలతో పాటు సర్పంచ్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలకు, ఇతర స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వారి భాగస్వామ్యంతో పోటీలను విజయవంతం చేయాలని



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

హితవు పలికారు. జిల్లా స్థాయి పోటీల కోసం మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారితో పాటు ప్రత్యేకంగా అథ్లెటిక్స్ (లాంగ్ జంప్, షాట్ పుట్), బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, కుస్తీ, బాక్సింగ్ అంశాల్లోనూ ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి పంపించాలని కలెక్టర్ సూచించారు. వీటిలో రెజ్లింగ్, బాక్సింగ్ పోటీలకు కేవలం పురుషులను మాత్రమే ఎంపిక చేయాలని, మిగతా అంశాలకు స్త్రీ, పురుష క్రీడాకారులను ఎంపిక చేయాలన్నారు. ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించాల్సి ఉన్నందున, 18వ తేదీ సాయంత్రం నాటికి మండలాల నుండి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారుల జాబితాను అందించాలని కలెక్టర్ సూచించారు. పీ.డీలు, పీ.ఈ.టీల సహకారంతో క్రీడా పోటీల్లో అన్ని నియమ, నిబంధనలు తూచ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సజావుగా ఈ క్రీడలు నిర్వహించాలని హితవు పలికారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు, క్రీడాజట్లకు బహుమతులతో పాటు, పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయాలని, క్రీడల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి మండలానికి రూ.15వేలు చొప్పున నిధులు కేటాయించిందని తెలిపారు. కాగా, హరితహారం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణ జిల్లాలో పలు చోట్ల చక్కగా ఉండగా, మరికొన్ని చోట్ల అధ్వాన్న స్థితిలో కనిపిస్తున్నాయని కలెక్టర్ అన్నారు. మరో రెండు మాసాల్లో విరివిగా మొక్కలు నాటాల్సి ఉన్నందున నర్సరీల నిర్వహణను చక్కదిద్దుకోవాలని సూచించారు. ఏ ఒక్క గ్రామ పంచాయతీలోనూ ఇతర ప్రాంతాల నుంచి మొక్కలు కొనే పరిస్థితి ఉత్పన్నం కాకూడదని, స్థానికంగానే నర్సరీలలో సరిపడా మొక్కలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నర్సరీల్లో మొలకెత్తని విత్తనాల స్థానంలో వెంటనే కొత్త మొక్కలు పెంచాలని, అన్ని రకాల మొక్కలు పెంచేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. హరితహారం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఈ విషయంలో అలసత్వానికి తావివ్వకూడదని హితవు పలికారు. ఎంపీడీఓలు, ఏ.పీ.ఓలు క్రమం తప్పకుండా తమ పరిధిలోని నర్సరీలను సందర్శిస్తూ నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులను విరివిగా గుర్తిస్తూ, కూలీలకు పెద్ద ఎత్తున పనులను కల్పించాలని, కనీస వేతనాలు గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, జెడ్పీ సీఈఓ గోవింద్, డీపీఓ జయసుధ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ముత్తెన్న, డీఆర్‌డీఏ ఏ.పీ.డీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలో 87శాతం ఉత్తీర్ణత

- డీఈవో దుర్గాప్రసాద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2022-23వ సంవత్సరానికి 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో 87 శాతం ఉత్తీర్ణత చెందారని డీఈఓ ఎన్వీ దుర్గాప్రసాద్ బుధవారం తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 21,643 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 18,810 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారని పేర్కొన్నారు. అందులోను ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులలో 11,147 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, బీసీ వెల్ఫేర్, రెసిడెన్షియల్ మైనార్టీ, రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివి ఉత్తీర్ణత చెందారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఎంతో ప్రతిభను కనబరిచారని, అందులో 30 మంది విద్యార్థులకు వివిధ పాఠశాలలో 10 జీపీఏ వచ్చిందని, అదేవిధంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో 100 శాతం ఉత్తీర్ణత చెందిన రెసిడెన్షియల్ పాఠశాలలు బాలురు రెసిడెన్షియల్‌లలో నిజామాబాద్-2 రెసిడెన్షియల్, బాల్కొండ రెసిడెన్షియల్‌లలోను అదే విధంగా బాలికల రెసిడెన్షియల్ ఆర్మూర్ రెసిడెన్షియల్, బాల్కొండ రెసిడెన్షియల్‌లలో వందకు వందశాతం ఉత్తీర్ణత కనబరిచారని తెలిపారు. 59 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ



పరీక్షలు జూన్ 14 నుంచి నిర్వహించనున్నట్టు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతురెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో సొసైటీ ఆవరణంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుమోహన్ రెడ్డి, గ్రామ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ గంగారెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు మంజుల సంజీవరెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మెన్

పిట్లంలో 89 శాతం ఉత్తీర్ణత..

నవతెలంగాణ-పిట్లం

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో పిట్లం మండలంలో విద్యార్థులు 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి దేవీసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్, మహాత్మా జ్యోతిబాపూలే, కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలకు గానూ 533 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 481 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, కాగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన ప్రణతి 10 జీపీఏ సాధించగా, బ్ల్యూబెల్స్ పాఠశాలకు చెందిన కార్తీక 10 జీపీఏ సాధించినట్లు ఆయన తెలిపారు.

జోరందుకున్న వరి కొనుగోలు

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని అన్ని గ్రామాల్లో జోరుగా వరి కొనుగోలు జరుగుతున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్యాజి బలవంతరావు బుధవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. నిత్యం అన్ని గ్రామాల్లో లారీలు సమయానికి వచ్చేలా చూసుకుంటున్నామని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న, వరి పంటలకు తగిన మద్దతు ధర ఇస్తుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు.

అంధత్వ నివారణకు ప్రజలు సహకరించాలి



కంటివెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్ సక్రుసింగ్

నవతెలంగాణ-పిట్లం

అంధత్వ నివారణకు గ్రామప్రజలు సహకరించాలని సర్పంచ్ సక్రు సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకుని కంటి జబ్బులను ఉచితంగా పరీక్షలు చేయించుకొని లబ్ధిపొందాలని సూచించారు. మోతి బిందు ఉంటే ఆపరేషన్ పరీక్షలతో పాటు, కంటి చూపు పరీక్షలను చేయించుకుని ఉచిత అద్దాలను, ఐడ్రాప్స్, కంటి మందులను లబ్ధిపొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

యాద్గార్‌పూర్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం



కంటివెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని యాద్గార్పూర్ గ్రామంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ విజయ సాయన్న ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి దృష్టిలోపం లేకుండా బృహత్తర కార్యక్రమం చేపట్టిందని ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి, నాయకులు మీర్జాపూర్ సాయన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

మండల టాపర్‌గా సాయితేజ, సహిజాజ్



నవతెలంగాణ-లింగంపేట్

పదో తరగతి ఫలితాలు మండల టాపర్లుగా మైనార్టీ గురుకుల పాఠశాల లింగంపల్లి చెందిన విద్యార్థి సహిజాజ్ 10/10, అదేవిధంగా లింగంపేట్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీ సాయితేజ 10/10 జీపీఎస్ సాధించి మండల టాపర్లుగా నిలిచారని మండల విద్యాధికారి రామస్వామి తెలిపారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న వీఓఏల సమ్మె బుధవారం 17వ రోజు కొనసాగింది.

బోధన్ : బోధన్ ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామ సంఘాల వీవోఏల పాల్గొన్నారు. కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని, సెర్ప్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐడీ కార్డు మంజూరు చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని, డ్రెస్ కోడ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సమ్మె శిబిరంలో తల్లులతో పాటు చిన్నారులు కూర్చున్నారు. ఈ సమ్మెలో మండల అధ్యక్షులు కే వెంకటేష్, ధనలక్ష్మి, కరుణ, భూమయ్య, సుభాష్, కృష్ణవేణి, రాధా, పంచశీల తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి..

వర్ని : ఐకేపీ వీఓఏల సమ్మెలో భాగంగా బుధవారం మోస్రా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఓఏల మండల అధ్యక్షురాలు హరీష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేకల మల్లేష్, వీఓఏలు జ్యోతి, ప్రియాంక, శ్రీలత, అనురాధ, లావణ్య, శశికళ, మంజుల, సునీత, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

17వ రోజుకు వీవోఏల నిరవధిక సమ్మె..

ఎడపల్లి : మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) కార్యాలయం ఎదుట ఆయా గ్రామాల వీవోఏలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడారు.



వర్ని : అంబేద్కర్ విగ్రహానికి వినతినిస్తున్న వీవోఏలు

పంచాయతీ కార్మికుల సమ్మెకు బీఎల్ఎఫ్ సంఘీభావం

నవతెలంగాణ-బోధన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న పంచాయతీ కారోబార్లకు, పంచాయతీ సిబ్బందికి బుధవారం బోధన్ మండల పరిషత్ వద్ద బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి మోసిన్ మాట్లాడుతూ.. నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీల కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సమస్య పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, కల్పించాలని, గ్రామ పంచాయతీ కారోబార్లలో బిల్ కలెక్టర్లను, అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం రూ.21,500 ఇవ్వాలని, గ్రామ పంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు గణేష్, పోశెట్టి, నాయకులు గంగారాం, శీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో ఇందూరు విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-బోధన్

బోధన పట్టణంలోని ఆచన్‌పల్లిలో గల ఇందూర్ హైస్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా, 9.8 జీపీఏ నలుగురు విద్యార్థులు సాధించారు. 9.7 జీపీఏ 7 మంది విద్యార్థులు సాధించారు. 10/10జీపీఏ సాధించిన వారిలో దివ్యశ్రీ, రిశ్విత ఉన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్ అభినందనలు తెలిపారు. పాఠశాలలో ప్రతి సంవత్సరం పదో తరగతి ఫలితాలను విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కోటగిరి మండలంలో 84శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి ఉమ్మడి మండలంలో 512 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 431 మంది ఉత్తీర్ణులు 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాధికారి నాగనాథ్ తెలిపారు. శ్రీ వేద పాఠశాల విద్యార్థిని మమత 9.7/10, శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థిని జి.వైష్ణవి 9.5/10 గ్రేడ్ సాధించినట్లు, ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు, ఎలాంటి భయాందోళనకు గురికావొద్దని తెలియజేశారు.

పదవ తరగతి 96.7శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో 12 జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 371 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, 359 మంది ఉత్తీర్ణత సాధించి, 96.7శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్టు మండల విద్యాధికారి యోసఫ్ తెలిపారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రంగంపేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అంగళ్ల శ్యామాగౌడ్‌తో కలిసి ఎంపీపీ దశరథ్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండి నరేష్, డాక్టర్ చైతన్య, ఏఎన్ఎం భువనేశ్వరి, సిబ్బంది స్వాతి, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్ సెంటర్ల నిర్మాణ పనులు పరిశీలన

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని దోమలేడ్గి, ఎత్తొండ గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ సెంటర్‌లను జిల్లా వైద్యాధికారి సుదర్శనం బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. వైద్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించడంతో కమిషనర్ పిలుపుమేరకు సబ్ సెంటర్లు పరిశీలించామని పేర్కొన్నారు. వారి వెంట సూపర్‌వైజర్లు కృష్ణవేణి, రవి, ఏఎన్ఎం సరోజ పాల్గొన్నారు.



సబ్‌సెంటర్ల పనులు పరిశీలిస్తున్న సుదర్శనం

గాంధారిలో 89 శాతం ఉత్తీర్ణత



నవతెలంగాణ-గాంధారి

ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో గాంధారి మండల విద్యార్థులు 89 శాతం విద్యార్థులు సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, తెలుగు మీడియంలో 81 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే కేజీబీవీలో 97శాతం, ఏకలవ్య గురుకుల పాఠశాలలో 98శాతం, చద్మల్ హైస్కూల్లో 91 శాతం, గండివేట్ హైస్కూల్లో 82శాతం, గౌరారం హైస్కూల్లో 55 శాతం, పోతంగల్ హైస్కూల్లో 87శాతం, పెట్‌సంగెం హైస్కూల్లో 84 శాతం ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల అయిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించగా విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మండలంలో ఇద్దరు విద్యార్థులు 10కి 10 పాయింట్లు సాధించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాంజీ పదికి పది పాయింట్లు సాధించగా మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చెందిన విద్యార్థి ఆర్ వైష్ణవి పదికి పది పాయింట్లు సాధించారు.

పదిలో 10/10 సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని



నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని తలమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బుధవారం విడుదల చేయబడినటువంటి పదవ తరగతి ఫలితాల్లో రంగ వైష్ణవి 10/10 సాధించినట్లుగా మండల విద్యాధికారి రామస్వామి పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోనే 10/10 సాధించిన మొదటి విద్యార్థిని అని పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు అంజలిరెడ్డి మొదటి స్థానంలో నిలిచిన రంగ వైష్ణవిని ఆయన అభినందించారు. రంగ వైష్ణవి గతంలో ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు ఆయన తెలిపారు.

ఉమ్మడి మండల టాపర్లు



నవతెలంగాణ-నసురుల్లాబాద్

బీర్కూర్, నసురుల్లాబాద్ ఉమ్మడి మండలాల్లో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ విద్యార్థిగా శ్రీ వెంకట సాయి విద్యార్థి డి.ప్రీతి 10/10, శ్రీవాణి స్కూల్ విద్యార్థి గౌతమ్‌రెడ్డికి 9.4, ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థి అరవింద్ విద్యార్థికి 9.7మార్కులు సాధించారు. ఉమ్మడి మండల టాపర్‌గా నిలిచిన ప్రీతికి మండల పరిధి ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

ఆశావర్కర్ల ఎగ్జామ్‌ను రద్దు చేయకుంటే

పోరాటాలను ఉధృతం చేస్తాం

- ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు (సీఐటీయూ) జయలక్ష్మి

వివరాలు మెయిన్‌లో..

టౌడ్ డయాగ్నటిక్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లా కేంద్రంలోని ఖలీల్‌వాడిలో ఏర్పాటుచేసిన ట్రైడ్ డయాగ్నోస్టిక్స్ లాబరేటరీనీ అర్బన్ ఎంఎల్ఏ బిగాల గణేష్ గుప్త, నగర మేయర్ దండు నీతూ కిరణ్, ప్రముఖ వ్యాపారవేత్త, నాయకులు రాకేష్ రెడ్డి, కో ఫౌండర్ కంపెనీ సిఓఓ వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ లేని విధంగా హైదరాబాద్ నగరానికి దీటుగా అన్ని సదుపాయాలతో ఆధునిక టెక్నాలజీతో ఏర్పాటుచేసిన ల్యాబ్‌ను జిల్లా వాసులు సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. త్వరలో అల్ట్రా సౌండ్, ఎక్స్‌రేలకు సంబంధించిన పరికరాలను కూడా అందుబాటులో ఉంచుతామని లేబరేటరీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ట్రైడ్ డయాగ్నటిక్స్ లాబరేటరీ నిర్వాహకులు సంతోష్, సుభాష్, వంశీకృష్ణ గౌడ్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నేడు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే బాజిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నేడు గురువారం టీఎస్ఆర్‌టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే రూరల్ క్యాంప్ ఆఫీసులో బాజిరెడ్డి గోవర్ధన్ చేతులమీదుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ఉంటుందని బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు మీసాల మధుకర్ రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, మండల ఎస్సీ సెల్ ,ఎస్టీ సెల్, మైనార్టీ, బీసీ సెల్, మండల మహిళా శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీభాషితలో ఉత్తమ ఫలితాలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీభాషిత హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ పోలవల్లి సుందర్ తెలిపారు. సీహెచ్. విశ్వతేజ 9.7, యు.విజయశ్రీ 9.5, వి.వందనవర్మ 9.5 కె. అక్షయ 9.2, డి.రక్షిత రామన్ 9.0. ఆర్.నేహ 9.0, కె. అర్చన 9.0 జీపీఏ సాధించినట్టు చెప్పారు. తెలుగులో 8మంది, హిందీలో నలుగురు, ఇంగ్లీష్‌లో ముగ్గురు, గణితంలో ముగ్గురు, సామాన్యశాస్త్రంలో ఆరుగురు, సాంఘీక శాస్త్రంలో ఒక పదికి పది జీపీఏ సాధించినట్టు తెలిపారు. విద్యార్థులను, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

శాంభవి ప్రభంజనం



నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని శాంభవి హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బి.సాత్విక 9.5. ఎం.భవితశ్రీ 9.5, జక్కువైష్ణవి 9.5, జక్కు రసజ్ఞ 9.5 జీపీఏ సాధించారని పాఠశాల చైర్మన్ మధుసుదన్ రాజు తెలిపారు. కె. తిరుమలేష్ 9.3, జీ.భువన్, వై. వైష్ణవి 9.2 జీపీఏ సాధించారు. ఎన్. రాజ్యలయ9.0. డీ. అక్షరకృతి 9.0 జీపీఏ సాధించినట్టు చెప్పారు.

15 నుండి సిఎం కప్ 2023 క్రీడోత్సవాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెలా 15నుండి17 వరకు సిఎం కప్ క్రీడోత్సవాలు ఖిల్లా డిచ్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోపి బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం కప్ క్రిడోత్సవాల్లో భాగంగా మండల స్థాయి క్రీడలు ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, ఖోఖో రన్నింగ్ పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల యువకులు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరలోపు స్త్రీ/పురుష క్రీడాకారులను ఎంపిక చేసి క్రిడోత్సవాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

చౌడమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని సాంపల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చౌడమ్మ ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు బుధవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏ, గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు మద్దతు

నవతెలంగాణ-వేల్పూర్/నవీపేట్

మండల కేంద్రంలో చేపడుతున్న ఐకేపీ వీఓఏలు గ్రామపంచాయతీ కారోబార్లు, సిబ్బంది (టిజికెఎస్‌యు)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బాల్కొండ బిజెపి నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి బుధవారం మద్దతు తెలిపారు. వారి డిమాండ్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు.

నవీపేట్:సమస్యల పరిష్కారం కోరుతూ మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న వీవోఏలకు బిజెపి బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి బుధవారం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వం కోసం కష్టపడి పని చేస్తున్న చాలీచాలని జీతాలతో జీవితాలు గడుపుతున్నారని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మైసరాద, నాయకులు ముప్వ నాగేశ్వర్ రావు, సొసైటీ డైరెక్టర్లు గంగోని రాము, గణేష్, కాంతం రెడ్డి, బాలగంగాధర్ రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్ గౌడ్, భూషణ్, రమణారావు మల్లెపూల గంగాధర్, మంత సాయన్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పల్లికొండ గ్రామానికి చెందిన కుర్మ అనిల్‌కు ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యా సునీల్‌రెడ్డి 25 వేల రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. రెండు రోజుల క్రితం అనిల్ తనకున్న గొర్రెలను మేపడానికి వెళ్లగా ఆకాలవర్షం వల్ల పిడుగుపాటుకు గురై 40 గొర్రెలు మృతిచెందాయి అక్కడే ఉన్న అనిల్ తీవ్రగాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న సునీల్‌రెడ్డి బుధవారం చికిత్స పొందుతున్న శ్రీశివసాయి ఆసుపత్రిలో పరామర్శించి 25 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.

ప్రజల చైతన్యంలో సాహితీవేత్తల పాత్ర గణనీయమైంది

- ఎమ్మెల్సీ కవిత
- 31న హరిదా రచయితల మహాసభ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 31న హరిదా రచయితల సంఘం నిర్వహించనున్న సాహిత్య మహాసభ విజయవంతం కావాలని శాసనమండలి సభ్యులు, భారత జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. బుధవారం ఎమ్మెల్సీ కవిత, అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ నగర మేయర్ నీతు కిరణ్ ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రజల చైతన్యంలో సాహితీవేత్తల పాత్ర గణనీయమైనదని అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో "సామరస్య జీవనంలో సాహిత్య వేత్తల కర్తవ్యం" అనే థీమ్ పై జరిగే ఈ కార్యక్రమంలో సాహితీవేత్తల సందేశాలు, ప్రముఖ గజల్ కవి, గీత రచయిత వి నరసింహారెడ్డి కి తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కార ప్రదానం, జిల్లాస్థాయి హరిదా



మహాసభల పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్సీ కవిత, మేయర్, తదితరులు

సాహిత్య పురస్కారాల ప్రదానం, సంగీత విభావరి, కవిసమ్మేళనం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీ శంకర్ ఆత్మీయ అతిథిగా పాల్గొంటారని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్, గంట్యాల ప్రసాద్, గుత్ప ప్రసాద్, మద్దుకూరి సాయిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర పంట బీమా పథకం రాష్ట్రంలో అమలు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సమగ్ర పంట బీమా పథకం రాష్ట్రంలో అమలు చేయాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. భాస్కర్ మాట్లాడుతూ అకాల వర్షాలకు వడగండ్ల వానకు జిల్లాలో లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయారన్నారు. నష్టపోయిన పంటలకు 10వేల రూపాయలు నష్టపరిహారం ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పంటలకు ఫసల్ బీమా సౌకర్యం లేదన్నారు. 2020 తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆపివేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇంకో బీమా పథకం తీసుకురాలేదని దీని మూలంగానే రైతులు నష్టపోతున్నారని అన్నారు. వెంటనే పంట బీమా పథకం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న నష్టపరిహారం పంట నష్టంలో పదో వంతు కూడా ఉండడం లేదని అన్నారు. 2015 నాటికి నష్టపరిహారం జీవో. వివరించకుండా నేటికీ అదే అమలు చేస్తున్నారని, చనిపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు 25వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. రైతులకు బ్యాంకు, సొసైటీలలో ఉన్న అప్పులను రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, సమగ్ర పంట బీమా పథకం రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దత్తుధరకు కొనుగోలు చేయాలని, రైతులకు తక్షణమే ఆదుకోవాలని, వానకాలం పంటలకు విత్తనాల్ను, ఎరువులు ప్రభుత్వం ఉచితంగా రైతులకు పంపిణీ చేయాలని , మార్కెట్ యార్డులలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

నగరంలో ప్రూడెన్స్ ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, స్పీకర్, తదితరులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రూడెన్స్ హస్పత్రిని ఎమ్మెల్సీ కవిత, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, నగర మేయర్ దండు నీతు కిరణ్, సిడబ్ల్యుసి చైర్మన్ ఆకుల లలిత ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆస్పత్రి భవనాన్ని తిలకించారు. ఐసియు బెడ్లు, ఆక్సిజన్, సిటీ స్కానింగ్, ల్యాబ్, డాక్టర్ల కోసం ప్రత్యేకమైన కన్సల్టెన్సీ రూములను అన్ని రకాల వైద్యులకు ప్రత్యేకంగా గదులను అమర్చారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ న్యూరో, ఆర్థో, కార్డియాక్, పలమనాలజీ, చిల్డ్రన్స్, గైనిక్, గ్యాస్ట్రో అన్ని రకాల వైద్య నిపుణులు అందుబాటులో ఉండే విధంగా సమకూర్చడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలకు వైద్యం ఒకేచోట వైద్యులు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామని ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ కిరణ్ ఒక్కర్ల, డాక్టర్ జక్క రవి, డాక్టర్ భైరవ్ అన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి మేనేజ్మెంట్ పురుషోత్తం రావు, సందీప్ గౌడ్, సతీష్ రెడ్డి, వైద్య సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

క్వింటాల్‌కి 10కిలోల ధాన్యం తరుగు తీస్తారా?

నవతెలంగాణ-వేల్పూర్

క్వింటాల్‌కి 10కిలోల తరుగు తీస్తారా అని బీజేపీ బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్ అన్నారు. మండలంలోని అక్లూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన వడ్లను కొనుగోలు చేయడంలేదన్నారు. తడిసిన వడ్లను తేమ శాతం చుసిన తర్వాతే తూకం వేసి రైస్ మిల్ కి పంపించారన్నారు. రైస్ మిల్ కి పంపిన ధాన్యాన్ని తేమ శాతం ఎక్కువగా ఉందని, ధాన్యాన్ని తీసుకోమని, ఒకవేళ తీసుకుంటే క్వింటల్‌కి 10 కిలోల వడ్లను కడ్తా తీస్తామని లేదంటే తిరిగి పంపిస్తామని రైతులను భయందోళనకు గురిచేశారన్నారు. అక్లూర్ గ్రామంలో వరి కోసి దాదాపుగా 40 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సరిగ్గా కొనుగోలు చేయడంలేదని సమయానికి కొనుగోలు చేసి ఉంటే ధాన్యం వర్షానికి తడిసేది కాదని మండిపడ్డారు. రైతులపై జరుగుతున్న ఈ



ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

దోపిడీ, రైతుల ఆవేదన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కనపడటం లేదా అని విమర్శించారు. మంత్రి ఇంటికి ఏడు కిలోమీటర్ల సమీపంలో ఉన్న ఈ గ్రామాన్నే సరిగ్గా పట్టించుకోకపోతే ఇంకా నియోజకవర్గంలో ఉన్న రైతుల సమస్యలను ఎలా పట్టించుకుంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు అంటే ముందుంటారని అన్నారు. మంత్రి మొన్న బిజెపి నాయకులు పంటపొలాల్లో తిరుగుతూ రైతులను రెచ్చగొడుతున్నారని అన్నారని తెలిపారు. రైతుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నామని మండిపడ్డారు. మంత్రి తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రేపటి లోగ కొనుగోలు కేంద్రంలోని ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. లేకుంటే మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి ముందు రైతులతో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, రామన్నపేట్ ఉపసర్పంచ్ బేల్దారి నవీన్, రమేష్, రాజగంగారాం, జైడి భూపతి, కోమిరే సంతోష్, కొమిరే ఈశ్వర్, నర్సయ్య, బొడ్డన్న బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాంసాగర్ తండాలో బోరు వేయించిన ఎంపీటీసీ



బోరు వేసేందుకు భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసాగర్ తండా లోని గిరిజనుల కోరిక మేరకు ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు ఎంపిపి బాదవత్ రమేష్ నాయక్ సూచనల ప్రకారం మండల పరిషత్ నుండి మంజూరైన నిధులతో బుధవారం బోరును వేసినట్లు ఎంపీటీసీ కచ్చకాయల ఆశ్విని శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల సమయంలో గిరిజనులకు బోరు, మోటర్ వేస్తానని ఇచ్చిన హామీ మేరకు మండల పరిషత్ నిధుల నుండి బోరు వేయించడం జరిగిందన్నారు. నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం పనులకు ఫారెస్ట్ అధికారుల నుండి క్లియరెన్స్ వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి పేర్క కరుణ, మండల మైనారిటీ శాఖ అధ్యక్షులు మోహమ్మద్ యూసుఫ్, కార్యవర్గ సభ్యులు సాకలి రవీందర్, తాండ అధ్యక్షులు లింగం, తదితరులు పాల్గొన్నారు

జేపీఎస్‌లు, వీవోఏల సమ్మెకు ఐఎఫ్‌టీయూ మద్దతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం 13రోజులుగా సమ్మెచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, 17 రోజులుగా సమ్మె చేస్తున్న వీఏవోల సమ్మెకు భారత కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు (ఐఎఫ్‌టీయూ) సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తెన్న, ఎం.సుధాకర్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. అనంతరం శ్రామికభవన్ కోటగల్లీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర వాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని 13 రోజులుగా సమ్మెచేస్తుంటే స్పందించకపోవడం ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. సమ్మెను పరిష్కారం చేయకుండా యూనియన్ లు పెట్టొద్దని, విధుల్లో చేరకుంటే సీరియస్ పరిణామాలు ఉంటాయని బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఈఅదిరింపులు, బెదిరింపులు ప్రభుత్వ బరితెగింపునకు నిదర్శనమన్నారు. వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీఏవోలకు నెలకు 10,500 రూపాయలు గౌరవ వేతనం ఇస్తుండగా, తెలంగాణ రాష్ట్రంలో నెలకు కేవలం 3900 ఇవ్వడం అత్యంత దుర్మార్గమన్నారు. వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, తక్షణమే ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా 10,500 గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, జిల్లా నాయకులు బి.లింగం, డి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

10/10 జీపీఏ సాధించిన బాల్కొండ కృష్ణవేణి విద్యార్థిని



నవతెలంగాణ- బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని ఎం. సిరి బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 10కి 10 సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ విజయ్ కరణ్ తెలిపారు. 9.8 ఒకరు, 9.7ఐదుగురు, 9.5ఏడుగురు, 9.3ఐదుగురు, 9.2 ఎనిమిది, 9.0 ముగ్గురు జీపీఏ సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు భానుచందర్, ఆకుల లక్ష్మణ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

రెండు కంప్యూటర్లు వితరణ



కంప్యూటర్లు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చింతలూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌కు కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ రెండు కంప్యూటర్లు వితరణ చేశారు. సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు రెండు కంప్యూటర్లు అందజేసి విద్యార్థులకు తోడ్పాటు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుకన్య ప్రసాద్, ఉప సర్పంచ్ జలంధర్, బీఆర్ఎస్ నాయకులు రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో ప్రభుత్వ పాఠశాల ప్రభంజనం

- సత్తా చాటిన శ్రీ సరస్వతి విద్యామందిర్

నవతెలంగాణ-భీంగల్

పదవ తరగతి పలితాలలో ప్రభుత్వ పాఠశాలలు ప్రభంజనం కొనసాగింది. మండలంలో మొత్తం 1220 మంది పరీక్షలు రాయగా 1202 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఇందులో 7 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాదించాయని యంఈఓ స్వామి తెలిపారు.మండల

మండల టాపర్‌కు సన్మానం

మంలంలోని పల్లికొండ ప్రభుత్వ పాఠశాలకు చెంది డి అమూల్య బుధవారం వెలువడిన పదవ తరగతి పలితాలలో 10కి 10 జీపీఏ సాధించడంతో బెజ్జోరలోని విద్యార్థిని ఇంటికి వెళ్లి యంఈఓ స్వామి, యంఆర్‌సీ సిబ్బంది రాజ్‌కుమార్, రవి, బాలరాజ్, నరేందర్, దిలీప్ అభినందించారు. పట్టణకేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు ప్రదానోపాధ్యాయుడు నర్సరెడ్డి తెలిపారు ఇందులో సుంకరి మోనా, బచ్చు వర్షిణి, వాల్గోట్ శ్రీనిధి, రాంగిరి, సుప్రియ, సంధు వాసవి 10కి 10జీపీఏ మార్కులు సాదించినట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రూరల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండాపూర్ గ్రామం నుండి పాకాల వరకు నూతనంగా నిర్మించబోయే బీటీ రోడ్డు నిర్మాణానికి టీఎస్ ఆర్టీసీ చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బుధవారం శంకుస్థాపన చేశారు. మొదటగా కొండాపూర్ నుండి తూంపల్లి గ్రామ శివారు వరకు ఒక్క కోటి మూడు లక్షలు, తూంపల్లి శివారు నుండి పాకాల వరకు కోటి 29 లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నట్టు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బాణావత్ మంజుల కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం ధూప్య తాండ గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. త్వరలో సిరికొండ నుండి వేములవాడ రోడ్డు వర్షాకాలం పూర్తయ్యేలోపు రోడ్డు పనులు అవుతాయని అన్నారు.కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్మోహన్, యువ నాయకులు బాజిరెడ్డి అజయ్, ఎంపీపీ మలవత్ సంగీత రాజేందర్, జడ్పిటిసి మాలవత్ మాన్సింగ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, సర్పంచులు రమేష్, భూక్య పద్మ, మదన్‌లాల్, రాజారెడ్డి, చిన్నారెడ్డి, పద్మ, శివారెడ్డి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

100శాతం వ్యాక్సినేషన్ జరగాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్

100శాతం వ్యాక్సినేషన్ తప్పనిసరిగా జరగాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని. మామిడి పల్లి, పెర్కిట్ ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పెర్కిట్, మామిడిపల్లి పరిధిలో జరుగుతున్న టీకాల కేంద్రాలను పరిశీలించారు. పిల్లలందరికి వాక్సిన్లు ఇవ్వడం ద్వారా చిన్న పిల్లలకు అంటువ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని అన్నారు. సమయానుకూలంగా పిల్లలకు వాక్సిన్లు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ముందుగా డ్యూ లిస్ట్ ను తయారు చేసుకోవలని సూచించారు. కార్యక్రమంలో సాయి సబ్ యూనిట్ ఆఫీసర్, రవి హెచ్ఈవో, ఎస్తేరు రాణి, శ్యామల ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతికి నిలయంగా మారిన పట్టణం

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గం, ప్రధానంగా ఆర్మూర్ పట్టణం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఎమ్మెల్యే మార్చాడే తప్ప అభివృద్ధికి నోచుకో లేదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ విమర్శించారు. పట్టణ శాఖ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ వద్ద ఉన్న బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 30 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి 100 పడకల ఆస్పత్రి అని చెప్పి ప్రజలను మోసం చేస్తుంది నిజంకాదా అని. ప్రశ్నించారు. ఇండోర్ స్టేడియం కోసం కోటి 50 లక్షలు, 20 లక్షలు వెచ్చించిన ఫౌంటెన్, 50 లక్షలు వెచ్చించి క్లాక్ టవర్ నిర్మాణం 20 లక్షల కన్నా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి నిరుపయోగంగా మార్చలేదా అని అన్నారు. మార్కెట్ యార్డ్‌ని ఉపయోగించుకోకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు మీసాల రాజేశ్వర్, భవాని నవీన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కర్ణం కృష్ణ గౌడ్, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, పట్టణ సంయుక్త కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ఉత్తునూరు గ్రామంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి 21వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవం పార్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య పూజలు నిర్వహించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


కల్యాణంలో పాల్గొన్న పలువురు

పీఏసీఎస్ డైరెక్టర్ అనారోగ్యంతో మృతి

నవతెలంగాణ-రాజంపేట్

రాజంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కోతి గంగయ్య (58) అనారోగ్యం కారణంగా బుధవారం మరణించాడు. దీంతో చైర్మన్ డైరెక్టర్లు ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. అంత్యక్రియల్లో పి.ఎ.సి.యస్. చైర్మన్ శ్రీ నల్లవెల్లి అశోక్, వైస్ చైర్మన్ ఆముదాల రమేష్, సంఘం డైరెక్టర్లు జూకంటి సుధాకర్‌రెడ్డి, పటేల్ సాయిబాబా, చింతల సునీత, శ్రీరామ్ సురేష్, మీర్ వాహాజత్ అలీ, బచ్చుంగారి బస్వయ్య, శంబుగల్ల నర్సవ్వ, సి.ఈ.ఓ వెంకటేశ్వర శర్మ, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గంగయ్య (ఫైల్)

10/10 జీపీఏ సాధించిన హున్సా హైస్కూల్ విద్యార్థి

నవతెలంగాణ-బోధన్



సాలూర మండలంలోని హున్స గ్రామానికి చెందిన సిరిసే ప్రణవి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి అభ్యసించింది. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆమె 10/10 జీపీఏ సాధించింది. దాంతో ఆమెను పాఠశాల హెచ్ఎం నగేష్, విద్యా కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

కంటిచూపు ఉంటేనే ప్రపంచాన్ని చూడగలుగుతాం

- సర్పంచ్ సాయిలు యాదవ్

నవతెలంగాణ-ఎడపల్లి

కంటి చూపు ఉంటేనే ప్రపంచాన్ని చూడగలుగుతామని సర్పంచ్ సాయిలు యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని జానకంపేట్ గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక గ్రామస్తులకు కంటి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి అద్దాలు పంపిణీ చేశారు. సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించినట్లు కంటి వైద్యులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, కంటి వెలుగు ఇన్చార్జి వైద్యాధికారి రాజకుమార్, సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ మంద సంజీవ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌దాస్, జూనియర్ అసిస్టెంట్, భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆశావర్కర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పదిలో విజ్ఞాన్ విద్యార్థుల విజయ కేతనం

నవతెలంగాణ-భిక్కనూర్



పదవ తరగతి పరీక్షల్లో భిక్కనూర్ పట్టణంలో గల విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు విజయకేతనం సృష్టించారు. పదవ తరగతి పరీక్షల్లో ఎ.తేజస్విని 10/10 మార్కులు సాధించారు. అలాగే 9.0పైన 13 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. విద్యాసంస్థ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో అత్యుత్తమ విద్యాసంస్థగా రాణిస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 10/10 మార్కులు సాధించిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో రూ.93లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులను బుధవారం ప్రారంభించినట్టు ఆర్అండ్‌బీ డీఈ నారాయణ తెలిపారు. లింగంపేట్ పోలీస్ స్టేషన్ నుంచి పెద్దవాగు వరకు రెండు కిలోమీటర్లు 93లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులతో స్థానిక సర్పంచ్ బొల్లు లావణ్య, జెడ్పీటీసీ సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, ఎంపీపీ గరీబున్నిసా నయాం చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకురాగా సానుకూలంగా స్పందించి రూ.93లక్షల నిధులు మంజూరు చేశారు. కార్యక్రమంలో లింగంపేట్ సింగిల్‌విండో చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కౌడా రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, ఏఈ రవితేజ, సర్పంచులు నర్సింలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-భిక్కనూర్

పదవ తరగతి పరీక్షల్లో భిక్కనూర్ పట్టణంలో ఉన్న చైతన్య విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి పరీక్షల్లో జి.నివేదిత, జి.రక్షిత 10/10 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అలాగే 9.0పైన 8మంది విద్యార్థులు మార్కులు సాధించారు. గత 11 సంవత్సరాల నుంచి పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో అత్యుత్తమ విద్యాసంస్థగా రాణిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్, ప్రధానోపాధ్యాయులు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా 10/10 మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామంలో ఎం.పి.పి గైని అనుసూయ కంటివెలుగు కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి వెలుగును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జడ్పీటీసీ కమిలి నర్సింలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బోలిపెల్లి మహేందర్‌రెడ్డి, డాక్టర్ అస్మా అఫ్రిన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఎంపీటీసీ సుజాత, నాగరాజు, ఆశ కార్యకర్తలు మామిండ్ల సవిత, అంబిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక సహకార సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పల్లె రవికుమార్‌గౌడ్ హైదరాబాదులో బుధవారం కామారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టు బాలా అర్జున్‌గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ నర్సాగౌడ్, కామారెడ్డి గీతా కార్మిక సంఘం అధ్యక్షుడు గోపి గౌడ్ పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.


చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

నెలరోజుల్లో లింగంపేట్‌కు రూ.10 కోట్లు

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-లింగంపేట్

తెలంగాణ ఉద్యమం నుంచి మొదలుకొని పుట్టి పెరిగింది బీఆర్ఎస్‌లోనేనని, ప్రతిపక్షాలు కావాలని పార్టీ మారారని విమర్శిస్తున్నారని ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్ తీవ్ర స్థాయిలో ప్రతిపక్షాలపై మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని రూ.56లక్షల వ్యయంతో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి దశ ఉద్యమంలోనే ఊరూరా తిరిగి నియోజకవర్గంలో జెండా పట్టి జెండా మోసింది నేనేనన్నారు. 'అభివృద్ధి చేయలేదు. అవినీతి జరిగిందని ప్రతిపక్ష విమర్శిస్తున్నాయి. చర్చకు తాను సిద్ధమే'నన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి కోటి రూపాయలకుపైగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామన్నారు. గ్రామాల్లో డంపింగ్‌యార్డ్, వైకుంఠధామం, వర్మి కంపోస్ట్, గ్రామపంచాయతీ ట్రాక్టర్లు, గ్రామపంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజల దప్పిక తీర్చడానికి మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. రెండు నెలల వ్యవధిలోని 56 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం పునర్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. మరో రూ.10లక్షల నిధులతో చుట్టుప్రహరి గోడ నిర్మాణం చేపడతామన్నారు ప్రయాణికుల సౌకర్యం కోసం మరిన్ని వసతులు కల్పిస్తామన్నారు. అలాగే పలు గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్టు వివరించారు. నెల రోజుల వ్యవధిలోనే లింగంపేట్‌కు పది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి చూపిస్తానని రూపురేఖలు మారుస్తానన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

మండలంలో ఆయా గ్రామాలకు చెందిన 15 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. అదేవిధంగా సజ్జనపల్లి గ్రామానికి చెందిన సంపత్‌తో పాటు పలు పార్టీలకు చెందిన యువకులు ఎక్కపల్లి గ్రామానికి చెందిన నవీన్ ఆధ్వర్యంలో ఆయా స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిస్టిక్ రీజినల్ మేనేజర్ శంకర్, డీఎం మల్లేశం, సర్పంచ్ బొల్లు లావణ్య, జెడ్పీటీసీ ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, ఎంపీపీ గరీబున్నిసా నయీమ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కాశీ నారాయణ, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, ఎంపీటీసీ శమున్నిసా ఫతియోద్దీన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సర్వం నాయక్, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఎమ్మార్వో చంద్ర రాజేశ్వర్, ఆర్అండ్‌బీ నారాయణ, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, మైనార్టీ మండల అధ్యక్షులు యూసఫ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అట్టెం శీను, మోతే సర్పంచ్ రామ్‌రెడ్డి, పోచయ్య, సాయికిరణ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, రైతు సమన్వయ కమిటీ మండలాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ నుంచి మద్నూర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు మంజూరు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నుంచి మద్నూర్ వరకు వయా రుద్రూర్ మీదుగా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ కృషి చేయడంతో కేంద్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి అనుమతిస్తూ జీవో విడుదల చేసింది. దాంతో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎంపీ బీబీ పాటిల్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీ బీబీ పాటిల్ పలు మార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసి, కేంద్ర మంత్రిని కలిసి రోడ్డు మంజూరు చేయించడంలో సఫలమయ్యారు. ఆయనను మంత్రి ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని బోధన్ నుంచి వెళ్లే 63వ జాతీయ రహదారి మద్నూర్ వయా రుద్రూర్ వరకు 38 కి.మీ పొడవు గల డబుల్ లేన్ రోడ్డును నాలుగు లేన్ల రోడ్డుగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా మంజూరుకు జహీరాబాద్ ఎంపీ బి.బి పాటిల్ కృషి చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు ఎంపీ చూపిన ప్రత్యేక చొరవ పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ 38 కి.మీ డబుల్ లేన్ రోడ్డు 750 కోట్లతో నాలుగు లేన్ల రోడ్డుగా అభివృద్ధి చెందనుంది. ఈ రోడ్డు మంజూరు కోసం ఎంపీ బి.బి పాటిల్ కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి పలు మార్లు లేఖలు రాసి, పలు దఫాలు ఆయన్ను ప్రత్యేకంగా కలిసి రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎం.పి పాటిల్ విజ్ఞప్తిని పరిశీలించిన కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ నాలుగు లేన్ల రోడ్డు మంజూరుకు సుముఖత వ్యక్తం చేస్తూ ఆ శాఖ డీజీకి ఆదేశాలతో కూడిన లేఖ రాసింది.


మంత్రితో ఎంపీ

పదిలో ప్రతిభ చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-వర్ని



రుద్రూర్ మండలంలోని అంబం గ్రామంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు 9.0 నుంచి 9.8 వరకు 22 మంది విద్యార్థులు జీపీఏ సాధించారు. ఇందులో ఎం.మనుశ్రీ 9.8 జీపీఏ సాధించింది. 99 మంది విద్యార్థిని, విద్యార్థులలో 94 మంది విద్యార్థులు పాస్ అయినట్లు ప్రిన్సిపాల్ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎడపల్లి గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఎడపల్లి



పదవ తరగతి వార్షిక ఫలితాల్లో ఎడపల్లి మండల పరిధిలోగల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతిలో 78 మంది బాలికలకు గానూ 78 బాలికలు ఉత్తీర్ణులైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో 78.45శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఉమ్మడి మండలంలో బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 78.45శాతం ఉత్తీర్ణత నమోదయింది. గత సంవత్సరం మెరుగైన ఫలితాలు వచ్చినా.. ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గినట్లు పలువురు అభిప్రాయపడ్డారు. అందులో మండలంలోని హున్స జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిరిసే ప్రణవి మాత్రమే 10/10 జీపీఏ సాధించారు. కొప్పర్గా మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మిగతా పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. ప్రైవేటులో 93 శాతం ఉత్తీర్ణత.. బోధన్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 93శాతం ఉత్తీర్ణత నమోదైంది. సాలురా మండలంలోని ప్రజ్ఞ శ్రీ హైస్కూల్ విద్యార్థిని సింధు ప్రియా 10/10 జీపీఏ, ఇందూర్ హైస్కూల్లో రిషిత, దివ్యశ్రీ, లయోలా హైస్కూల్‌లో వంశిక, చందన, మాతృశ్రీ హైస్కూల్లో సహస్రికా, శ్రావణి, రామ్‌చరణ్‌రెడ్డి, విజయమేరీ హైస్కూల్లో అర్జున్, స్ఫూర్తి, వాణి విద్యానికేతన్‌లో స్పందన చౌదరి, వంశీ హైస్కూల్లో ఆసిత, వైష్ణవి, పూర్ణిమ, విజయసాయి హైస్కూల్‌లో అత్యధికంగా 14 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు.

పది ఫలితాలలో సాలురా ప్రజ్ఞ శ్రీ 100శాతం ఫలితాలు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లతా రాజు ప్రకటించారు. వారిలో ఎం.సింధుప్రియా అనే విద్యార్థి 10/10 జీపీఏ సాధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ లతా రాజు అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, దీనికి వారి పాఠశాలలో బోధిస్తున్న విద్యా విధానమే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.



పది ఫలితాలలో విజయసాయి విద్యార్థుల విజయ దుందుభి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని గంజ్ రోడ్డులో గల విజయ సాయి హైస్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 14 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి విజయ దుందుభి మోగించారు. బోధన్ మండలంలోనే ఏకంగా 14 మంది 10/10 జీపీఏ సాధించి మరోమారు వారి సత్తా చాటారు. 10/10 జీపీఏ సాధించిన వారిలో శ్రీదేవిరెడ్డి, సాహితి, మహాలక్ష్మి, అదితి, ఫరిహ ఫలక్, షిఫా కౌసర్, వీక్షశ్రీ, రచన, వైష్ణవి, యజ్ఞశ్రీ, అమానుద్దీన్, శ్రీవిష్ణు, మణితేజ రెడ్డి, వేణు ఉన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి ప్రత్యేకంగా అభినందించారు.







మ్యాట్రిక్ స్కూల్ మహా ప్రభంజనం

నవతెలంగాణ-వర్ని

మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామంలో గల మ్యాట్రిక్స్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో ఫలితాలలో మొదటి స్థానంలో నిలిచారు. గట్టు శశాంక్, బి.దినేష్ బాబు 9.8 జీపీఏ సాధించారు.



కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని నియోజకవర్గ ఇంచార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. పీసీసీ అధ్యక్షులుగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో చురుకుగా కొనసాగింది. సభ్యత్వం తీసుకున్న వాళ్ళందరికీ రాజీవ్ ప్రమాద బీమా సౌకర్యం కల్పించింది. అందులో భాగంగా ఇటీవల చనిపోయిన కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఎల్లారెడ్డి మండలం మత్తమాల గ్రామానికి చెందిన బి సుధాకర్‌రెడ్డికి, హాజీపూర్ తండాకు చెందిన సభావాత్ రాలీబాయ్, గాంధారి మండలం రాంపూర్ గడ్డ చెందిన దేవల పాపవ్వకు రెండు లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. గతంలో కూడా పలువురికి చెక్కులను అందజేశారు. ఈ ప్రమాద బీమాకు సంబంధించిన బీమా డబ్బులను సుభాష్‌రెడ్డి తన సొంతంగా చెల్లించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, టౌన్ ప్రెసిడెంట్, భిక్కనూర్ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఎల్లారెడ్డి గాంధారి మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


చెక్కులను అందజేస్తున్న సుభాష్‌రెడ్డి

సమ్మె ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న పి.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా వీఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, విఓఏలు చేస్తున్న పోరాటానికి సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఇంటర్వ్యూల ద్వారా తీసుకొని నాలుగు సంవత్సరాల కాలం పూర్తవుతున్న వారికి వేతనాలు పెంచకపోవడం బాధాకరమని అన్నారు. వెలుగు సంస్థలో కొద్దిమంది ఉద్యోగులకు వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచినప్పటికీ గ్రామ దీపికలుగా పనిచేస్తున్న విఓఏ జీతాలు పెంచడంపై నిర్ణయించకపోవడం ప్రభుత్వ పనితీరు అర్థం అవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, విఏఓ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి విరమించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి ఎంతమంది సలహాదారులను నియమించుకుంటుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. అప్పుల్లో కూరుకుపోతు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా వేతనాలు ఇచ్చేటటువంటి పరిస్థితి లేని ఈ సమయంలో రాష్ట్రానికి ఒక్క సలహాదారులు, సీఎం వ్యక్తిగత సలహాదారులని పెట్టుకొని ప్రజాధనం వృధా చేయొద్దని కోరారు. సమావేశంలో నాయకులు పి హనుమండ్లు, ఆనంద్, సాయిలు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

నవతెలంగాణ-పిట్లం

ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని సింగిల్ విండో చైర్మెన్ నారాయణరెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని చిన్నకొడప్‌గల్ సింగిల్ విండో పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి లబ్ధిపొందాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులు తమ ఆధార్, బ్యాంక్ అకౌంట్, జిరాక్స్ పత్రాలు తమ వెంట తీసుకొని సంఘం సిబ్బందికి అందజేస్తే రైతుల డబ్బులు వారి అకౌంట్‌లోనే నేరుగా జమ అవుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ వెంకట్ కుమార్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పద్మ రాంలు, రైతు సమన్వయ సమితి అధ్యకుడు అంబిరెడ్డి, సంఘం సీఈవో హన్మాగౌడ్, వార్డు సభ్యులు, సంఘం డైరెక్టర్లు, ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా నాగారంలోని గురుకుల గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్‌కు ఆసక్తి ఉన్న మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్ తెలిపారు. జువాలజీ, కంప్యూటర్ సైన్స్, ఫిజికల్ డైరెక్టర్ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉందని పేర్కొన్నారు. ఆయా సబ్జెక్టుల్లో పీజీ తో పాటు నెట్ లేదా సెట్ అర్హత, పీహెచ్‌డి కలిగిన వారు తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ వెబ్సైట్ ద్వారా ఈనెల 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

27 మంది విద్యార్థులు ఫెయిల్

నవతెలంగాణ-ఏర్గట్ల

రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి.ఈ సందర్భంగా ఎంఈఓ ఆంధ్రయ్య మాట్లాడుతూ మండలానికి చెందిన విద్యార్థులు ఈ సంవత్సరం 184 మంది పరీక్షలు రాయగా 27 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సంవిధ ,రష్మితలు 9.5 జీపీఏలు, కేజీబీవీ పాఠశాలకు చెందిన జి.అక్షయ 9.2 జీపీఏ సాధించినట్లు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ఈ నెల 26 వ తేదీ నుండి సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. జూన్ 14నుండి 22 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇక మార్కుల రీకౌంటింగ్ కోసం ప్రతి సబ్జెక్టుకు 500 చెల్లించి చేయించుకునే వీలుందన్నారు.ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని అన్నారు.

రాఘవ హైస్కూల్‌లో వందశాతం ఉత్తీర్ణత

- పదో తరగతి ఫలితాల్లో ఆర్‌హెచ్ఎస్ ప్రభంజనం
- ఫలితాలపై చైర్మన్ ప్రవీణ్ కుమార్ హర్షం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లోగల రాఘవ హైస్కూల్ (ఆర్‌హెచ్ఎస్) పదో తరగతి ఫలితాల్లో రికార్డు సృష్టించింది. ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించింది. నూతన యాజమాన్యం అధ్వర్యంలో కొనసాగుతున్న రాఘవ హైస్కూల్ తొలి ఏడాది ఫలితాల్లోనే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, రికార్డు ఫలితాల ప్రభంజనం సృష్టించడం విశేషం. దీంతో రాఘవ హైస్కూల్ పేరు మరింత మార్మోగుతోంది. ఈ సందర్భంగా రాఘవ హైస్కూల్ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ....ప్రణాళిక ప్రకారం విద్యను అందించడమే తమ విజయ రహస్యమని తెలిపారు. ప్రతి విద్యార్థిలోని బలాలు, బలహీ నతలు గుర్తించి, ప్రత్యేక అవగాహనతో బోధన చేయడమే తమ పాం ‘శాల గొప్పతనమని వివరించారు. ప్రతి ఉపాధ్యాయుడికి కొందరు విద్యార్థులను కేటాయించి, అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా, ఉపాధ్యాయులకు బాధ్యతలు ఇవ్వడంతోనే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. ఆహ్లాదకర వాతా వరణంలో, అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయులతో పాఠాలు భోధించడంతోనే, వంద శాతం ఉత్తీర్ణత సాధించా మన్నారు. విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాలను వెలికితీయడమే, రాఘవ హైస్కూల్ తొలి ప్రాధాన్యతనని చెప్పారు. ఐఐటి, నీట్ పరీక్షలకు ముందునుంచే అవగాహన కల్పిస్తూ లోతైన పాఠ్యాంశ విశ్లేషణలతో బోధిస్తున్నామని వివరించారు. సౌత్ ఇండియాలోనే తొలిసారిగా త్రీడీ యానిమేషన్ బోధనకు శ్రీకారం చుట్ట బోతున్నామన్నామని, ప్రీ ప్రైమరీ విద్యార్థులను ఇదెంతో ఆకట్టుకుంటుం దన్నారు. వంద శాతం ఉత్తీర్ణత ఫలితాల సాధనలో, తమ ఉపాధ్యాయుల కష్టం వెలకట్టలేనిదని అభినందించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారంతోనే ఉత్తమ ఫలితాలు పొందామన్నారు. అందరి సహకారంతో భవిష్యత్తులో ఇలాంటి ఘనతలు మరిన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

పిప్రిలో గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆర్మూర్


మండలంలోని పిప్రి గ్రామపంచాయతీ ఆవరణలో చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి మంజూరు చేయించి నటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ చెక్కులను సర్పంచ్ అసపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, ఎంపీటీసీ సమెర సురేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భట్టపురం చిన్న బోజారెడ్డి, నాయకులు సుత్పల్లి రాజేందర్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలో మొత్తం ప్రభుత్వ, ప్రయివేటు కలిపి 12 పాఠశాలలు ఉండగా నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో 100శృతం ఉత్తీర్ణత నమోదైంది. ఓ ప్రైవేట్ పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించింది. మోర్తాడ్ జడ్పీహెచ్ఎస్, శెట్‌పల్లి జడ్పీహెచ్ఎస్, ధర్మోరా జెడ్పిహెచ్ఎస్, ఎంజెపి పాఠశాల మోర్తాడ్, నవోదయ ప్రైవేట్ పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించగా, కృష్ణవేణి హై స్కూల్ 98.86, సుంకేట్ జెడ్పిహెచ్ఎస్ 94.74, తిమ్మాపూర్ జడ్పీహెచ్ఎస్ 90.48, పాలెం జడ్పీహెచ్ఎస్ 84.24, కస్తూర్బా గాంధీ పాఠశాల 84.62, దొనకల్ జడ్పీహెచ్ఎస్ 83.33, మోర్తాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 70శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారి ఆంధ్రయ తెలిపారు. నవోదయ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 10కి10జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. టి.ఐశ్వర్య, జె .శృతి 10కి10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

బాలుడు అదృశ్యం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని వినాయక నగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థి అదృశ్యమైనట్లు నాలుగవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సందీప్ కుమార్ బుధవారం తెలిపారు. నగరంలోని నాలుగో టౌన్ ఎస్సై సందీప్ తెలిపిన కథనం ప్రకారం.. వినాయక నగర్‌కు చెందిన పిట్టల యాదగిరి (17) అనే విద్యార్థి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో యాదగిరి ఫెయిల్ అయ్యాడు. దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా తాను హైదరాబాద్ మామయ్య ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఫోన్ స్విచాఫ్ చేశాడని తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు నాలుగో టౌన్ పోలీసులు అదృశ్య కేసు నమోదు చేసి యాదగిరి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు నాలుగవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సందీప్ కుమార్ తెలియజేశారు.

పది పరీక్ష ఫలితాలు

- అభ్యాసలో పది ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



అక్షయను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నగరంలోని అభ్యాస స్కూల్‌లో 100 శాతం ఫలితాలను సాధించారు అని కరస్పాండెన్సీ సిహెచ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఆరోన్, కె.వెంకట గణేష్, ఏ.శ్రీవర్షిని, ఎస్.మాధవి నాగస్రావ్య, ఎస్.యశస్విని 9.8 గ్రేడింగ్ సాధించారని చెప్పారు. 31 శాతం విద్యార్థులు 9 పైగా గ్రేడింగ్లను సాధించారని తెలిపారు.

రామకృష్ణ విద్యానికేతన్‌లో...

నగరంలోని శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ హైస్కూల్లో ఉత్తమ ఫలితాలను సాధించారని కరస్పాండెంట్ సముద్రాల శ్రీనివాస చార్య ఒక ప్రకటనలో తెలిపారు. పి.లహరి 9.8, పి.వైష్ణవి 9.8, కే.సాయి శ్రీ 9.2 గ్రేడ్లలో ఉత్తమ ఫలితాలను అందరూ విద్యార్థులు సాధించారని అన్నారు. చైతన్య హై స్కూల్ విద్యార్థి ని బి.అక్షయ , 9.2 గ్రేడ్ సాధించారు. ఆమెను పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

మండలంలోనే టాప్ ధర్మారం గురుకులం

- వందకు వంద శాతం ఉత్తీర్ణత
- ఇద్దరికి 10కి 10 జీపీఏ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని ధర్మారం బి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల/కళాశాలలో మొత్తం 78 మంది 10వ తరగతి విద్యార్థినులకు గాను 78మంది పదవ తరగతి మార్చి-2023 పరీక్ష కు హాజరవగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తీర్ణులయ్యారని గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ బి సంగీత తెలిపారు.



పాఠశాల కళాశాల కు చెందిన కుమారి దవలె శివాని, మాలవత్ స్వప్నలు పాఠశాల నుండి అత్యధిక జీపిఏ 10/10 సాదించడం జరిగిందని వివరించారు.

42మంది విద్యార్థినులు 9 నుండి 9.8 వరకు జీపిఏ సాధించారని పేర్కొన్నారు. వంద శాతం ఫలితాలు రావడంతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లి దండ్రులను అభినందనలు తెలిపారు. పదికి పది జీపీఏ సాధించిన కామారెడ్డి జిల్లా మద్నూర్‌కు చెందిన బి. శివాణి తండ్రి కిరాణ షాపు నడుపుతాడు. తల్లి ప్రయివేటు టీచర్, తనకు సాఫ్ట్‌వేర్ కావలని ఉందని తెలిపింది. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పందిమడుగుకు చెందిన ఎం. స్వప్న తండ్రి రైతు, తల్లి టైలర్. తనకుసివిల్ ఇంజనీర్ కావాలని ఉందని చెప్పింది.

ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని మూడో పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోను పోగొట్టుకోగా మూడో టౌన్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ఎంటర్ చేసి ఫోనును పట్టుకుని బాధితుడు నర్సింగ్ రావుకు బుధవారం అందజేశారు. మూడో పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బ చౌరస్తా నిజామాబాద్‌కు చెందిన సాగర్ తన ఒప్పో మొబైల్ ఫోన్ అలాగే గౌతంనగర్ కి చెందిన నర్సింగరావు అనే వ్యక్తి యొక్క ఒప్పో మొబైల్ ఫోన్ పోయింది. వారం రోజుల కిందట మూడవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఎంటర్ చేయగా వారం రోజుల్లో డిటెక్టివ్ సిబ్బంది మొబైల్‌ను ట్రాక్ చేసి పట్టుకున్నారు. ఫోన్‌ను బాధితుడు నర్సింగరావుకు ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్‌స్టేషన్‌లో అందజేశారు. ఫిర్యాదు చేసిన వారం రోజుల్లో తమకు అప్పగించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

10ఫలితాల్లో ప్రభంజనం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో 10ఫలితాలలో విద్యార్థులు తమ సత్తా చాటారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు 152మంది పరీక్ష రాయగా 123 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ప్రధానోపాధ్యాయురాలు మంజుల తెలిపారు. పట్టణంలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు 10 గ్రేడ్లు సాధించారు చెవుల మణికంఠ, జక్కుల మోహన సాయి ప్రియ, కౌశిక్ అభినయ్, కీర్తనలు 15 మందికిపైగా విద్యార్థులకు పదికి పది జీపీఏ వచ్చినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత దివాకర్ తెలిపారు.

100శాతం ఉత్తీర్ణత సాధించిన నలంద

కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడిని నిజంచేస్తూ నలందలో పదవ తరగతి విద్యార్థులు తమ సత్తాను చాటారు. 100శాతం ఉత్తీర్ణతతో ఆర్మూర్ డివిజన్లోనే ఉత్తమ ర్యాంకును సాధించారని కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు రంగు వైష్ణవి 9.7 జీపీఏ, లక్కారం రోహిత్(9.5), రైతు అజిత్ 9.5, అలాకుంట భాస్కర్ 9.3, రిత్విక్ 9.2, ప్రణయ్ 9.2, అశోక్ 9.2, అఖిలేష్ 9.0, ముష్కాన్ 9.0 జీపీఏ సాధించారన్నారు. మంచి జీపిఏ పాయింట్లు రావడానికి కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని నలంద యాజమాన్యం అభినందించారు. పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థిని అశ్విష 10/10 జీపీఏ సాధించి విజయం సాధించినట్టు పాఠశాల డైరెక్టర్ విజయ్ కర్తన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. .భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

ఎస్ఎస్‌సిలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-నవీపేట్

పదవ తరగతి వార్షిక ఫలితాల్లో మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొదటి బ్యాచ్ లోనే 9.8 జీపిఎతో మండల టాపర్ గా చరణ్ కుమార్ రెడ్డి నిలిచారు. మొత్తం 32 మంది విద్యార్థులు పాస్ అయ్యి 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కరెస్పాండంట్ హన్మాండ్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

విశ్వభారతి విద్యార్థుల విజయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని విశ్వభారతి విద్యాలయ కరస్పాండెంట్ డి. శ్యాం సుందర్ రెడ్డి, పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఈ.రేఖారెడ్డి తెలిపారు. కె.గీతిక, మోయిన జామల్, సిహెచ్. వరుణ్ రెడ్డి, హెచ్.వర్దన్ 9.5 గ్రేడ్ సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారని చెప్పారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. 100 శాతం విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని అన్నారు.

ముప్కాల్ కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ముప్కాల్

ము ప్కాల్ కేజీబీవీ పాఠశాల విద్యా ర్థులు 100 శాతం, ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పా ఠశాల 96శాతం, మండలంలోని రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వి ద్యా ర్థులు 100శాతం ఫలితాలను సాధించారని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద, గుండోజి నరేందర్, నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముప్కాల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు 9.7 ముగ్గురు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వినోద అన్నారు. ముప్కాల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 132మంది పరీక్ష రాయగా 128 ఉత్తీర్ణులుకాగా నలుగురు ఫెయిల్ అయినట్టు చెప్పారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 38కి 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, రెంజర్ల ఉన్నత పాఠశాలలో 11కు 11మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.

ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలను బుధవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా గణేష్ గౌడ్, కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా శ్రావణ్‌లను ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ పాత్రికేయులు నూతన అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారిణి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు గణేష్ గౌడ్, సందీప్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని, తమకు సహకరించిన సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాజేశ్వరే గౌడ్, పుట్టి మురళి, జన గౌడ్, శ్రీనివాస్, జనార్ధన్, ప్రశాంత్, దేశెట్టి సునీల్, చిరంజీవి, రాజేష్, శ్రవణ్,రితీష్, చేతన్, అజీమ్, తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె విరమణ

- సమ్మె విరమిస్తునట్లు మండల ఎంపీఓకు వినతి



సమ్మె విరమిస్తున్నట్టు వినతిపత్రం అందజేస్తున్న కారోబార్లు, జీపీ సిబ్బంది

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలో ఈ నెల 5వ తేదీ నుంచి గ్రామపంచాయతీ కారోబార్లు, డ్రైవర్, సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారు. బుధవారం సమ్మెను విరమిస్తున్నట్లు తెలుపుతూ ఎంపిఓ శ్రీనివాస్‌కు వినతి అందజేశారు. కార్యక్రమంలో మండల కారోబార్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మిసిమిలో వంద శాతం ఫలితాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పదవ తరగతి 2022-23 ఫలితాల్లో మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలే రవీందర్ తెలిపారు. పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు



ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలలో చదివిన చింత ప్రణవ్ 9.8 జీపిఏ సాధించగా, గోల్కొండ మయూరి 9.5, పార్వతి రక్షిత 9.3 జీపిఏ సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్య ఆధ్వర్యంలో అభినందించారు.

10ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-ఆర్మూర్



పదవ తరగతి ఫలితాల్లో మామిడిపల్లి శివారులోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా ఎనిమిది మంది విద్యార్థులు 9.7 జిపిఏ సాధించి అందరు విద్యార్థులు ఉత్తీర్ణులై 100శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల పాలనాధికారిని పద్మ తెలిపారు. పాఠశాలలో తొమ్మిది మంది విద్యార్థులు గాజుల శ్రీ నిత్య, వెలుమల మధుప్రియ, ముసుకు పార్థవి, ముప్పారం సాహితి, ఎన్న ధనలక్ష్మి, మదనపల్లి రుత్విక, కుద్సియా తబస్సుమ్, సుద్దపల్లి భవిత కలుగుండ ఆశిష్‌కు 9.8 జిపిఏ రావడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. పాఠశాలలో 10వ తరగతి ప్రారంభం అయినప్పటి నుండి 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు పట్టుదలతో చదివి విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సఫాయిలే సిపాయిలై పోరాడుదాం

- ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-ఆర్మూర్



సఫాయి కార్మికులు సిపాయిలై పోరాడి తమ వేతన క్రమబద్ధీకరణ సాధించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంవద్ద బుధవారం కార్మికుల సమావేశం అనంతరం ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వెయ్యి రూపాయలు పెంచడం స్వాగతిస్తున్నామని, అది సరిపోదని జీవో నెంబర్ 60లో పేర్కొన్న దాని ప్రకారం సఫాయి కార్మికులకు పదిహేను వేల రూపాయలు వేతనం వెంటనే అమలు చేయాలని కోరారు. వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షలు, సాధారణ మరణానికి ఐదులక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ స్కీములో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని దాసు కోరారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాల్ని, రద్దుచేసి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తానని ఇచ్చిన హామీలను కేసీఆర్ నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. ఈనెల 25 వరకు జిల్లా సదస్సులు నిర్వహించి జేఏసీలను ఏర్పాటు చేయాలని, 26న గ్రామ సర్పంచ్ కార్యదర్శులకులి వినతి పత్రాలను అందజేయాలని రాష్ట్ర సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. 29 న.ఎంపీడీవో ఆఫీసుల వద్ద ధర్నా చేసి వినతి పత్రాలు ఇవ్వాలని, జూన్ 5న సమ్మె నోటీసు ఇవ్వాలని, జూన్ 12న కలెక్టర్ ఆఫీసుల వద్ద ధర్నాలు నిర్వహించాలని జేఏసీ రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చిందని తెలిపారు. కార్మికులందరూ పోరాటానికి సంసిద్ధతగా ఉండాలని దాసు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాజా మొయినుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు సుంకర శ్రీనివాస్, కోశాధికారి రాజన్న, వెంకటాపూర్ గంగారం, గోపి, మోహన్, నాగమణి, బండి సాయన్న, భాగ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేయడం అభినందనీయం



ఆర్థికసాయం అందజేస్తున్న ఇమ్మడిగోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలవడమే తన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ఉపాధ్యక్షులు, ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అన్నారు. ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలో గుండాల అస్మిత ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని బాధిత కుటుంబానికి తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఆయన వేంట ఇందల్ వాయి సహకార సొసైటీ మాజీ చైర్మన్ పాశం నర్సింలు, బోర్‌వెల్ స్వామితోపాటు తదితరులు ఉన్నారు.

నెలాఖరులో గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని కొత్తపలి గ్రాములో పశువైద్య, పశసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవకాహనా సదస్సు బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి కిరణ్ దేష్ పాండే మాట్లాడుతూ... జిల్లాలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో రెండో విడుత ఈ నెల చివరి వరకు ప్రారంభం అవుతుందని తెలిపారు. లబ్దిదారులు వారి వాటను రూ. 43,750 రూపాయలు నెఫ్ట్ ద్వారా వారి కిచ్చిన ఐడితో జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షులు కాంతి, లబ్దిదారులు, వైద్య సిబ్బంది విఎల్ఓ గంగ జమున, జైల్ సింగ్, సుధాకర్ పాల్గొన్నారు.

పదిలో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన 10 ఫలితాలలో సత్తా చాటినట్టు ప్రిన్సిపాల్ రవికాంత్ తెలిపారు. విద్యార్థులు సాయి కష్ణ, శివ కౌశిక్, సంజన్, నవ్య శ్రీ 10కి10 జిపిఏ సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. **నందిపేట్:** మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందిన సాంబారు స్నేహిత పదవతరగతి ఫలితాలలో 10కి 10 గ్రేడ్ సాధించింది. నియో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో స్నేహిత పదవ తరగతి చదువుతోంది. స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులు స్నేహితను అభినందించారు.